బెల్లంపల్లి : జూనియర్ సివిల్ కోర్టులో జండా వందనం చేస్తున్న జడ్జి ముఖేశ్

శ్రీరాంపూర్ : ప్రగతి స్టేడియంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎల్‌బీ సూర్యనారాయణ

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మంచిర్యాల జిల్లా కేంద్రంలో శకటాల ప్రదర్శన చేస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

మంచిర్యాలలో వికలాంగురాలికి స్కూటీ తాళాన్ని అందజేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఘనంగా 'గణతంత్ర' వేడుకలు

చింతలమానేపల్లి : రవీంద్రనగర్‌లో జాతీయ జెండాతో విద్యార్థులు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 26 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, కులసం ఘాల నాయకులు జాతీయ జెండాలను ఎగురవేశారు. జాతీయ గీతాలాపన చేశారు. మహనీయుల చిత్రపటా లకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జెండా ఆవిష్కరించారు. అలాగే నస్పూర్‌కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. పట్టణ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు సుబ్బయ్య జెండా ఎగురవేశారు. నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, పార్టీ పట్టణాధ్యక్షుడు సుబ్బయ్య, కార్యదర్శి పవన్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, కుర్మిళ్ల అన్నపూర్ణ, నాయకులు అత్తి సరోజ, వేల్పుల రాజేశ్, గర్సె రామస్వామి, పానుగంటి సత్తయ్య, గుమ్మడి శ్రీనివాస్, ముక్కెర వెంకటేశ్, పెట్టం లక్ష్మణ్, గడ్డం మహిపాల్‌రెడ్డి, బండారి తిరుపతి, పెరుమాళ్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. గాంధీపార్కు వద్ద మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, ముఖరాం చౌరస్తాలో వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, మున్సిపల్ కార్యాలయం, వాటర్‌ట్యాంకు వద్ద కమిషనర్ మారుతీ ప్రసాద్, వాటర్‌ట్యాంకు చౌరస్తా, గంగారెడ్డిరోడ్ చౌరస్తాలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, చౌరస్తాలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్, ఆర్టీసీ డిపోలో డీఎం జనార్దన్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ కార్యాలయంలో ఎస్‌ఈ గంగాధర్, డీఈవో కార్యాలయంలో డీఈవో యాదయ్య, ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్ హరిశ్చంద్రా రెడ్డి, డీఎఫ్‌వో కార్యాలయంలో ఎఫ్‌డీపీటీ శాంతారాం, రవాణాశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్టీవో సంతోష్, డీసీపీ కార్యాలయంలో డీసీపీ భాస్కర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ప్రకాశ్, ఎమ్మెల్యే నివాసం వద్ద డీసీసీ అధ్యక్షురాలు సురేఖ, జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో అధ్యక్షుడు గడియారం శ్రీహరి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్య జెండా వందనం చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ప్రగతి స్టేడియంలో జీఎం సూర్యనారాయణ జెండా ఎగురవేశారు. అనంతరం ఉత్తమ కార్మిక దంపతులను సన్మానించారు. శ్రీరాంపూర్ కాలనీ విశ్వశాంతి హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థులు 300 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ తీశారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద ఆటో యూనియన్ అధ్యక్షుడు చెల్ల విక్రమ్ ఆధ్వర్యంలో బీఎంఎస్ జిల్లా ఆధ్యక్షుడు, జేఏసీ రాష్ట్ర ప్రణాళికా సంఘం చైర్మన్ గాజుల ముఖేశ్ జెండా ఎగురవేశారు. ఆటో డ్రైవర్లకు యూనిఫాం, స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందించారు. మందమర్రి పట్టణంలోని శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, ఈశ్వర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ కార్యాలయం ఎదుట ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం దేవేందర్ జెండా ఎగురవేశారు. అనంతరం ఉత్తమ కార్మిక దంపతులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. నస్పూర్‌కాలనీ టీబీజీకేఎస్ యూనియన్ ఆఫీస్ వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ జెండా ఎగురవేశారు. జైపూర్ సింగరేణి విద్యుత్ కేంద్రంలోని అడ్మిన్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఈడీ, జీఎం శ్రీనివాసులు జెండా వందనం చేసి, అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. రెబ్బెన మండలంలోని గోలేటి జీఎం కార్యాలయం, భీమన్న క్రీడామైదానంలో జీఎం ఎం శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి.., రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో గల బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, రాజీవ్ చౌక్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి కుమార్.., కాసిపేట మండలం దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి.., బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు వద్ద జడ్జి ముఖేశ్.., ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హరి కృష్ణ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రవికుమార్, రెండోవార్డులో పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ జెండా ఎగురవేశారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు రైల్వే అధికారులు గోపీ, శ్యామ్‌కుమార్, రతన్, శ్రావణ్‌కుమార్ బహుమతులు అందజేశారు. జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జండాతో తీసిన ర్యాలీని ఏసీపీ రవికుమార్ ప్రారంభించారు. తెలంగాణ విగ్రహం వద్ద 40 అడుగుల ఎత్తైన జాతీయజెండాను ఆవిష్కరించారు.


మంచిర్యాలటౌన్ : తన నివాసం వద్ద జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నాయకులు

కాసిపేట : దేవాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి

మంచిర్యాల కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 24 : మంచిర్యాల కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్యఅతిథిగాహాజరై, ప్రసంగించారు. తెలంగాణ సాంస్కృతిక కళలు, పండుగలకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉందని, సమష్టిగా కాపాడుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో విద్యార్థులు దేశభక్తిని చాటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు, కవులు, రచయితలకు ప్రశంసా పత్రాలు అందించారు. డీసీపీ భాస్కర్, అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

వేడుకలకు నోచుకోని ఎమ్మెల్యే కార్యాలయం..

సిర్పూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.. వేడుకలకు నోచుకోలేదు. ప్రధాన గేటుతో పాటు, కార్యాలయానికి కూడా తాళాలు వేసి ఉంచారు. ఎమ్మెల్యే హరీశ్ బాబు చేతుల మీదుగా ఇక్కడ వేడుకలు నిర్వహించాల్సి ఉండగా, ఏ కార్యక్రమాలు చేయాలేదు. దీనిపై బీజేపీ కార్యకర్తలు సైతం నిరుత్సాహానికి గురయ్యారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే వేడుకలకు దూరం..

బెల్లంపల్లి, జనవరి 26 : బెల్లంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ దూరంగా ఉన్నారు. క్యాంపు కార్యాలయం, ఫార్టీ కార్యాలయంతో పాటు, నియోజకవర్గంలోని పలు మండలాల్లో జండా ఆవిష్కరించాల్సి ఉండగా రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరి బాబు, పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య జండా వందనం చేశారు. ఇప్పటికే వీక్ ఎండ్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్న ఆయన, ఇలాంటి కార్యక్రమాలకు కూడా హాజరుకాకపోవడంపై ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారమే ఢిల్లీకి వెళ్లినట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మంత్రి పదవిపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గంపై చూపడంలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కెరమెరి : తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు

పెంచికల్‌పేట్ : తహసీల్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్‌రావు

కౌటాలలో జాతీయ జెండాకు అవమానం..

కౌటాల, జనవరి 26 : కౌటాల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కోట ప్రసాద్ జెండా ఎగుర వేసే క్రమంలో జెండాకు అవమానం జరిగింది. జెండా పై వరకు వెళ్లి, కిందకు జారింది. ఈ క్రమంలో రెండు సార్లు పైకి కిందకు తాడును లాగారు. మండల స్థాయి అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

వేడుకల్లోనూ కాంగ్రెస్ నాయకుల పెత్తనమే..

మందమర్రి, జనవరి 26 : మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనమే కనిపించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ నాయకులు ప్రొటోకాల్ లేక పోయినా భారీ సంఖ్యలో తరలి వచ్చారు. జెండా వందనానికి ముందు కొబ్బరి కాయలు కొట్టే విషయంలో నాయకుల మధ్య పోటీ నెలకొంది. కార్యాలయ అధికారులు 90 కొబ్బరికాయలు కొనుగోలు చేసినట్లు సమాచారం. నాయకులందరూ కొబ్బరికాయలు కొట్టేందుకు పోటీపడడంతో అధికారులు ఎవరినీ చిన్నబుచ్చకుండా అందరికీ అవకాశం కల్పించారు. దీంతో ముందుగా తెప్పించిన 60 కొబ్బరి కాయాలు సరిపోకపోవడంతో మరో రెండు సార్లు 15 చొప్పున 30 కొబ్బరి కాయలు తెప్పించినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. అక్కడికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులకు మున్సిపల్ అధికారులు గుర్తింపు ఇవ్వకపోవడంతో వారు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, ఎండీ అబ్బాస్‌లు మాట్లాడుతూ.. వేడుకల సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ కాంగ్రెస్ కార్యాలయంగా మారిందని ఆరోపించారు.

జైపూర్ : ఎన్టీపీపీ అడ్మిన్ బిల్డింగ్ వద్ద జీఎం శ్రీనివాసులు

మందమర్రి : శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సుదర్శన్‌గౌడ్

ఆసిఫాబాద్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు

మంచిర్యాల (ఏసీసీ) : టీఎన్జీవో భవనంలో అధ్యక్షుడు శ్రీహరి

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సమర్థవంతంగా పని చేయాలి

- రామగుండం సీపీ శ్రీనివాస్
- కమిషనరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మంచిర్యాల అర్బన్, జనవరి 26 : పోలీసు అధికారులు నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణతో సమర్థవంతంగా పని చేయాలని రామగుండం కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో సోమవారం ఉదయం 6 నుంచి జనవరి 31 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాణహిత వద్ద సంధ్యా సమయంలో..

సంధ్యా సమయం.. ప్రాణహిత తీరం

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాణహిత తీరం.. ఆదివారం సంధ్యా సమయాన అరుణ వర్ణ శోభితమైంది. నదిలో మొక్కలు.., అక్కడక్కడా చెట్లు.., కుడి వైపు వంతెన.., అవతలి వైపు దూరంగా కొండలు.. ఆహా.. ఈ సుందర దృశ్యం కళాకారుడు గీసిన చిత్రాన్ని తలపిస్తున్నది. ప్రకృతి రమణీయంగా.. పాదాచారులు, వాహనదారులకు కనువిందు చేస్తున్నది. ఈ అద్భుతాన్ని 'నమస్తే' తన కెమెరాల్లో బంధించింది.
- బెజ్జూర్, జనవరి 26

నెట్ లేక అధికారుల అవస్థలు

కోటపల్లి, జనవరి 26 : నాలుగు పథకాల అమలులో భాగంగా మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బొప్పారం గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. పథకాల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ప్రొజెక్టర్ ద్వారా వీడియో ద్వారా ప్రజలకు చూపెట్టాల్సి ఉండగా, నెట్ సేవలు లేక అధికారులు అవస్థలు పడాల్సి వచ్చింది. చివరకు చేసేదేమి లేక సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసి మైకు ద్వారా వినిపించాల్సి వచ్చింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, కోటపల్లి మండల అధికారులు, నాయకులు పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

బొప్పారంలో సీఎం ప్రసంగాన్ని ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసి మైక్ ద్వారా వినిపిస్తున్న ఎంపీడీవో

నస్పూర్‌లో క్షుద్రపూజల కలకలం

- కోట్లలో డబ్బులు కురిపిస్తామని మాయమాటలు
- బలవంతంగా రూ.2 లక్షలు వసూలు చేసిన గ్యాంగ్

సీసీసీ నస్పూర్, జనవరి 26 : మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. కోట్లలో డబ్బుల వర్షం కురిపిస్తానని మాయమాటలు చెప్పి ఓ వ్యక్తిని బురిడి కొట్టించి రూ.2 లక్షలు వసూలు చేసిన గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీసీసీ నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ కథనం ప్రకారం. తమకు మహారాష్ట్రకు చెందిన పూజారి తెలుసని, అతనికి దైవ శక్తులు ఉన్నాయని, క్షుద్రపూజలు చేస్తే డబ్బుల వర్షం కురుస్తుందని మంచిర్యాలకు చెందిన రంజిత్, బాలకృష్ణ అదే ప్రాంతానికి చెందిన మాదంశెట్టి ప్రభంజన్‌ను నమ్మించారు. ఇందుకోసం రూ.2 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. దీంతో ప్రభంజన్ ఈ నెల 24న నస్పూర్‌లోని హౌజింగ్‌బోర్డుకాలనీకి చెందిన ఐత సత్యనారాయణ అలియాస్ సతీశ్ ఇంటికి రూ.2 లక్షలు పటుకొని వెళ్లాడు. మహారాష్ట్రకు చెందిన పూజారి శీతల్ దత్తాత్రేయ కొరవి జాదవ్ అలియాస్ శివచరణ్ జాదవ్, నస్పూర్ సీతారాంపల్లికి చెందిన దెబ్బటి కిషన్, దంతేల ప్రభాకర్, జగిత్యాలకు చెందిన ఎరిసి ప్రశాంతి అక్కడే ఉన్నారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో అఘోరి, ప్రశాంతి కలిసి క్షుద్రపూజలు ప్రారంభించారు. ఈ క్రమంలో బాధితుడు మాదంశెట్టి ప్రభంజన్‌కు అనుమానం వచ్చి మధ్యలోనే వెళ్తుండగా, ఈ ముఠాలోని సభ్యులంతా కలిసి ఆయనను అడ్డుకున్నారు. తెచ్చిన డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించారు. ప్రాణభయంతో ప్రభంజన్ ఆయన తీసుకువచ్చిన రూ.2 లక్షలు వారికిచ్చి అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం మరుసటిరోజు ఈ ముఠా సభ్యులపై సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన అనంతరం ఈ గ్యాంగ్‌లోని నలుగురు సభ్యులు శీతల్ దత్తాత్రేయ కొరివి జాదవ్ అలియాస్ చరణ్ జాదవ్, దెబ్బటి కిషన్, ఐత సత్యనారాయణ, ఎరిసి ప్రశాంతిను అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. దంతేల ప్రభాకర్, రంజిత్, బాలకృష్ణ పరారీలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

పోలీసుల అదుపులో కొరివి జాదవ్ అలియాస్ చరణ్ జాదవ్

మద్యానికి బానిసై ఆత్మహత్య

బెజ్జూర్, జనవరి 26 : మండలంలోని కుంటలమానెపల్లి గ్రామానికి చెందిన బొర్కుట్ ఎమాజి (49) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎమాజి మద్యానికి బానిసయ్యాడు. మద్యం డబ్బుల కోసం భార్య తో తగాదాలు పడేవాడు. ఈ నేపథ్యంలో శనివారం భార్యతో డబ్బుల కోసం గొడవపడ్డాడు. అనంతరం మనస్తాపంతో రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో చనిపోయాడు. ఎమాజి భార్య రుకుంబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన చెన్నూర్ పాలకవర్గ పదవీ కాలం

మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డాను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

చెన్నూర్, జనవరి 26 : చెన్నూర్ మున్సిపాల్ పాలకవర్గ పదవీ కాలం ఆదివారంతో ముగియగా, ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులను కమిషనర్ మురళీకృష్ణ, సిబ్బంది, ఇతర ప్రముఖులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తనకు చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన మాజీ విప్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ఎంతో రుణపడి ఉంటానని అర్చనాగిల్డా కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు మూల రాజిరెడ్డి, రాజకీయ విమర్శలు చేయడంతో గొడవ జరిగింది. ఆయన విమర్శలను బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు అడ్డుకొని ఖండించారు. దీంతో ఇరు పార్టీల నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు.

రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ద్వితీయ స్థానం

తిర్యాణి, జనవరి 26: మండలంలోని ఉల్లిపిట్ట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మన్నె లక్ష్మీ నారాయణ రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ద్వితీయ స్థానం సాధించారని ఎంఈవో అంజయ్య తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 19న నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో లక్ష్మీనారాయణ ప్రథమ స్థానంలో నిలిశారు. దీంతో ఈనెల 23, 24వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో మొత్తం 78 మంది క్రీడాకారులు పాల్గొనగా లక్ష్మీ నారాయణ విజయం సాదించి, జాతీయ స్థాయిలో జరిగే చదరంగం పోటీలకు ఎంపికయ్యారు. కాగా గోవాలో వచ్చేనెల ఫిబ్రవరిలో నిర్వహించే జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో ఆయన పాల్గొననున్నట్లు తెలిపారు.

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

వాంకిడి, జనవరి 26 : యువకులు ఇష్టమైన క్రీడల్లో నైపుణ్యం సాధించాలని వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం క్రీడాకారులను కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన మైదానంలో నాలుగు రోజులపాటు జరిగే మండల స్థాయి గోల్డెన్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో జాగృతి మండలాధ్యక్షుడు కిరిమిళ్ల వినోద్, నాయకులు దీపక్ ముండే, నారాయణ, హంసరాజ్, అశోక్ మహల్కార్, మాజీ ఎంపీటీసీ మారుతి, నిర్వాహకులు పగిడే సాయి, షేక్ అబ్బు, సాయినాథ్, చంద్రశేఖర్, షఫీక్ క్రీడాకారులు పాల్గొన్నారు.